# పాపం... పావనమూర్తి

## పెన్నేరు పాప

**ఓ ప్రయివేట్ కంపెనీలో పని చేస్తున్న పావనమూర్తి కారోజు ''పరీక్ష'' అన్నంత దడగా అనిపిస్తోంది. అందుకు కారణం – తొమ్మిదిన్నర కల్లా తన ఎదురుగ్గా కూర్చోవాలి అంటూ హుకుం జారీ చేశాడు ఆఫీసరు.**

''చిత్తం'' అని శిరసావహించకపోతే కదుపులో చిట్టెలుకలు పరుగెడతాయనేది ఘోర సత్యం. అందుకే పిల్లల్ని, కట్టుకున్నదాన్ని బుర్రలో పెట్టుకుని తుమ్మితే వూడిపోయే ముక్కులాంటి ఆ
వుద్యోగాన్నే మంత్రి పదవిలా భావిస్తూ ఆఫీసరుగాడి శాసనానికి కట్టుబడి తనుంటే
ఈ పిచ్చిపెళ్ళాం ముండొకర్తి-చుట్టాలొచ్చారట,మాంసం తెమ్మంటోంది."నేనీరోజు తొందరగా వెళ్ళాలే"అంటే దీని చెరుగుళ్ళకు తన దగ్గర విరుగుడే లేదు.

వాచీ చూసుకున్నాడు.

ఎనిమిదింబావు.

స్నానం చేయకుండానే లుంగీతోనే వెళ్ళి మాంసం తెచ్చిచ్చి గబగబా గడ్డం గీక్కుంటుండగా –

''ఏవండీ? యిందులోకి అల్లం తేలేదే?'' అంటూ కొండూరు ఆంబోతులా రంకేసింది. అదీ తప్పలేదు పావనమూర్తికి. బిక్కు బిక్కుగా టైమ్ చూసుకున్నాడు.

పావు తక్కువ తొమ్మిది.

ఆదరబాదరగా బాత్‌రూంలోకి దూరి వంటి-గుడ్డవిప్పి తొట్టి వేపు మాస్తే చెంబు జాడ ఎక్కడా లేదు.

''ఏయ్. సత్యా. సత్యా'' అంటూ సంధి కేకలు వేసాడో పదిసార్లు.

ఆ పిలుపు ఆ యిల్లాలికే కాదు, ఆ యింటి పిల్లల్తో ఆడుతున్న కుక్కపిల్లకు కూడా వినిపించలేదు. విసుక్కుంటూ విడిచిన లుంగీనే మరల చుట్టుకుని దొడ్డంట పడ్డాడు. చివరి కెక్కడో ఓ మొక్క కుదుట్లో విసిరేయబడ్డ చెంబు నిధిలా కనిపించింది. దానినంటిన మట్టి కడిగి ఓ చెంబు వంటిపై గుమ్మరించుకుని సబ్బుకై చేయి చాపితే అసలక్కడా పెట్టే లేదు. కోపం తన్నుకు రాగా తమాయించుకుంటూ తడిచీ తడవని వంటితోనే వచ్చి గబగబా కాసిన్ని పచ్చడి మెతుకులు కతికి సైకెక్కాడు.

''అరగంటలో ఆఫీసుకు చేరుకోగలనా?'' అనుకుంటూనే యింటి గేటు దాటాడు.

సైకిలలా కదిలిందో లేదో దానిపై సర్కస్ ఫీట్స్ మొదలెట్టాడు. పశువుల హాస్పటల్ సెంటర్లో నిల్చున్న పోలీస్ పావనమూర్తిని చిత్రంగా చూస్తూ ట్రాఫిక్ విషయాన్నే విస్మరించాడు. పావనమూర్తి నాట్యం పరాకాష్ఠకు చేరుకుంటోంది. కోతి గీకినట్టుగా సైకిల్‌పై అటువంగి, యిటు వొంగి తొడలు గీక్కోసాగాడు. ఆ గీకుడుతో పాటు నోరు కూడా అప్రయత్నంగా తెరవ సాగాడు.

సైకిల్ అప్పటికి పున్నమ్మతోట చేరుకుంది.

' ఇక లాభం లేదు. తిరిగి యిల్లు చేరుకోవాలి. ఈ పురిటి నెప్పులు యిక తను తీయలేడు ' అనుకుంటూనే వాచీ చూసుకున్నాడు.

గుండె గొంతులో కొచ్చింది.

' తప్పదు. యింటికి వెళ్ళక తప్పదు. ఆఫీసర్ గాడి కన్నా, యింట్లో తన పెళ్ళాం రాకాసి కన్నా, గొప్ప శిఖండిలు యిప్పుడు తన నేడిపిస్తున్నవి ' అనుకుంటూ సైకిల్‌పై జిమ్నాస్టిక్స్ చేస్తూ యింటికి క్షణాల్లోనే వచ్చిపడ్డాడు.

యింటి నిండా చుట్టాలున్నారని గదిలో కెళ్ళిన పావనమూర్తి చిన్నపాటి కేకతో గాండ్రించాడు.

' గంగి గోవులా వుండే తన భర్త హుషారైన హీరోలా వెళ్ళి పులిలా గాండ్రించాడేవిటీ? ' అను కుంటూ మెల్లగా గదిలోకి నడిచింది.

అప్పటికే బట్టలు మార్చేసిన పావనమూర్తి ''ఏయ్. ఏవిటిది? ఏవిటి? నేనొక మొగుణ్ణనుకునే వళ్ళు వంచి ఈ పని చేసావా?'' ముఖం కందగడ్డలా మారుతుండగా ప్రశ్నించాడు.

''ఏవిటండీ!''

''చూడు, ఈ నా డ్రాయర్. కట్ డ్రాయర్ నిండా ఎన్ని చీమలు పాకుతున్నాయో చూడు. ఆ హడావిడిలో నే గమనించలా. ఆ కాష్టుడు, త్రాష్టుడు మూలంగా గమనించకుండానే తొడిగేసుకున్నా. ఎలా కుట్టేసాయో" అంటూ భార్య వేపు ఎర్రగా చూసాడు.

''అయ్యో నా మతి మండా. తెగ ఏడాద ఉంచేసా.

### హాయి

చాలదా ఈ రేయి
తరిపి మీగడ వెన్నెల
ఇంకెన్ని కోసుకుంటావు
ఈ మంచు వన్నెల మబ్బుల్ని
స్నేహదంతాలు
వెద జల్లుతాయి
పుష్ప పరాగాలు
కాస్మాస్ నీరు
తుషారానందాశ్య తుంపరల్ని
చిందుతుంది
చాలదా ఈ వెన్నెల
చందమామలో పాలగిన్నె

– 'మో'

హడావిడిలో దుంపపుండానే యిచ్చానో ఏమో పాడు" అంటూ మంచంపై పడున్న డ్రాయర్ అందుకు దుయ్యపుతోంది.

"ఇంకా అదెందుకు వా శార్దానికా! ఇంకొకటి తగ లెయ్".

"వున్నవి రెండే కదండీ. యింకొకటి తడిపెట్టా వుతకటానికని".

ఆ మాటతో గుటుక్కుమంటూ భార్య చేతిలో డ్రాయర్ లాక్కుని చీమల్ని గోళ్ళతో పీకసాగాడు.

చివరకు మంటలెడుతున్న ఆ కాళ్ళకు అదే డ్రాయర్ తొడిగి వాచీ చూసుకున్నాడు. భయం వెన్ను లోంచి ఒక్కసారి బరబరా పాగ్గా సైకిల్నే స్కూటర్‌లా



ఎర్రలైటు ఆగమంటూ విషపు చూపు విసిరింది.

పావనమూర్తి విరుగారి పోయాడు. టైం చూస్తే లేదు. ఇప్పటికే కాలభైరవుడిలా వచ్చి కూర్చుం టాడు. తన మాట లెక్క చేయటం లేదని స్టాఫ్ అందరి మీద తెగ రంకె లేస్తున్నాడు. 'పో బే' వుపయోగించాడు.

'చిట్టి చీమల ముండామెయ్యా. వళ్ళంతా మంటల్లా అనిపిస్తోంది' అనుకుంటూండగనే సైకిల్ సడన్ బ్రేకు పడింది.

అన్న వాడి దగ్గర పిల్లే. గతిలేని వా లాటి వెధవల దగ్గరే ఉడత వప్పెళ్ళు. ఈ క్రాక్ ముండాకొడుక్కు ఎదురు తిరిగితే?... వద్దు...వద్దు... పెళ్ళాం... పిల్లలు... పస్తులు. వద్దు. ఆఫీసర్ గాడి అడుగులకు మడుగులొత్తాలి. యిది యీనిర్భాగ్యుడికి తప్పదు'

గ్రీన్ లైటు వెలిగింది.

సైకిల్ రాకెట్ వేగాన్నందుకుంది. కాని ఆ వేగం ఎంతో సేపు విలువలేదు. లక్ష్మీ టాకీస్ సెంటర్లో "ఏయ్" అంటూ రాకాసి పెళ్ళాంలా కళ్ళెర్ర జేసింది డేంజర్ లైట్.

మోకాళ్ళలో వున్న గుంజు అరికాళ్ళలోంచి జారిపోతోంది పావనమూర్తికి. వాచీ చూసుకున్నాడు వీరపంగా లేచాయి కనురెప్పలు.

సైకిల్ కదిలింది.

ఆఫీసు యింకా కాస్త దూరం వుండవగా సైకిల్ టైర్ బరస్ట్. దాన్ని నడిపించుకు వెళ్ళి ఆ చండశాసనుడితో అరుపులు స్వీకరించలేని పావనమూర్తి గుండె బరస్ట్. భారంగా సైకిల్ నడుపుతూ ఆఫీసు ఆవరణలోకి అడుగెట్టాడు.

ఎదురుగా వస్తున్న టీ బాయ్ సుధాకర్ నవ్వుతూ "ఆఫీసు యిన్‌స్పెక్షన్ కాన్సిల్. ఆఫీసరు గారు క్యాంపు కెళ్ళారు. స్టాఫంతా ఖుషీగా పార్టీ..." అంటూ ఆనందంగా 'టీ' తీసుకురావటానికి వెళ్ళాడు. ●